నమస్తే తెలంగాణ

నాగర్‌కర్నూల్

10 | మహబూబ్‌నగర్, ఆదివారం 8 జూన్ 2025 | NAGARKURNOOL


# రైతులపై తప్పుడు కేసులు

- **రాజోళి ఎస్సై తీరుపై సర్వత్రా తీవ్ర విమర్శలు**



మహబూబ్‌నగర్, జూన్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాజోళి మండలం పెద్ద ధన్వాడకు చెందిన మరియమ్మ ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని నిరసనలో పాల్గొన్నది. అక్కడి ఫ్యాక్టరీకి చెందిన బౌన్సర్లు ఈమెపై దాడి చేయడంతో తలకు బలమైన గాయమైంది. రక్తం కారుతుండగా రోధించినా అక్కడున్న ఒక్క పోలీస్ కూడా రక్షించలేదు. గాయంతో అలాగే గద్వాల ప్రభుత్వ దవాఖానకు వెళ్లి చికిత్స చేయించుకున్నది. తలకు తగిలిన గాయంతో రాజోళి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. కానీ అక్కడున్న ఎస్సై జగదీశ్వర్ కేసు గీస్ జాంతానై.. అంటూ ఉల్టా బెదిరించాడు. ఈమెకు పెద్ద గాయమైనా స్పందించని పోలీసులు.. కంపెనీ ఏర్పాటు చేసే ప్రాంతంలో టెంట్లు, కంటైనర్ ధ్వంసం చేస్తే ఫ్యాక్టరీ యాజమాన్యంపై హత్యాయత్నం చేశారని పీఎస్‌లో ఫిర్యాదు చేస్తే ఇదే ఎస్సై అప్పటికప్పుడు రైతులపై కేసు నమోదు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సినారే సాహితోత్సవం

- **పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడి**



సాహితోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 7 : జ్ఞాన పీఠ పుర స్కార గ్రహీత, పద్మ భూషణ్ స్వీకర్త, మాజీ రాజ్య సభ సభ్యుడు డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్యం, జ్ఞాపకాలు, అనువా దాలతో ఒకరోజు సాహితీ సమ్మేళనాన్ని హైదరాబా ద్‌లోని దర్బార్ హాల్, వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాల యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి అధ్యక్షత వహించి ప్రసం గించారు. విశ్వం భర, పంజాబీ, మలయాళం అనువా దాలు, ప్రపం చ దుల తమిళ అనువాదాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలుగు సాహి త్యాన్ని ప్రపంచ నలుమూల పరిచయం చేసిన మహాకవి సీ నారాయణరెడ్డి అని తెలుగు చిత్రసీమలో ఎన్నో సినీ గేయాలు రచించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని అన్నారు. ఆయనతో పాటు పలువురు పెద్దలు, సాహి త్యాభిమా నులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటిన బస్సు డ్రైవర్, కండక్టర్

- **వారికి దొరికిన బ్యాగును ప్రయాణికులకు అంద జేత**
- **అభినందించిన ఆర్టీసీ డిపో డీఎం సునీత**



అభరాణాలు అందచేస్తున్న దృశ్యం

గద్వాల అర్బన్, జూన్ 7 : బస్సులో ప్రయాణించే ప్రయా ణికులు తమ బ్యాగును బస్సులో మరిచిపోగా.. తీరా వారి వివ రాలు తెలుసు కొని అందచేసిన ఘటన శనివారం జిల్లా కేంద్రం లోని గద్వాల ఆర్టీసీ బస్సు డిపోలో చోటు చేసుకుంది. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత వివరాల మేరకు.. కర్నూల్ నుంచి హైదరా బాద్‌కు వెళ్లే బస్సులో గద్వాల మండలం లోని సంగాలకు చెందిన ప్ర యాణికులు గద్వాలకు వస్తున్నారు. ఈ క్రమంలో వారి వెంట తెచ్చుకున్న బ్యాగును బస్సులోనే వదిలి మరిచిపోయారు. ఈ విషయాన్ని గ్రహించిన బస్సు కండక్టర్ సూరిబాబు, బస్సు డ్రైవర్ పర శురా ములు బ్యాగును డిపో మేనేజర్‌కు అందజేసి తనిఖీ చేయగా అందులో 25 తులాల బంగారు ఆభ రాణాలు, రూ.40,000 నగదు, ల్యాప్‌ట్యాప్, వారికి సంబంధించిన కార్డులు కనబడ్డాయి. ప్రయా ణికుల వివ రాలు తెలుసుకుని డిపో మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్

- **ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు**
- **శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు**

ముస్లింల త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్‌ను ఉమ్మడి జిల్లాలో ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయగా వివిధ రాజకీయా పార్టీలకు చెందిన ప్రజాప్ర తినిధులు, నాయకులు, అధికారులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డితో పాటుఆయా నియో జకవ ర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు సైతం ముస్లింలను ఆలింగనం చేసుకొని శుభా కాంక్షలు తెలియజేశారు.

– న్యూస్ నెట్‌వర్క్, జూన్ 7



ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నిరంజన్‌రెడ్డి

### త్యాగానికి ప్రతీక బక్రీద్ : నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 7 : విశ్వాసానికి, నమ్మకానికి, పరోప కారానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో ముస్లింలకు, మాజీ మైనార్టీ నాయకులు, మత పెద్దలకు పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పరివారం కోసం, చుట్టూ ఉన్న వారందరూ సుఖసంతో షాలతో ఉండాలని, ఒక రొకరు చేయూత ప్రదర్శించడం పండుగకు స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గట్టుయాదవ్, పరం జ్యోతి, నాగన్న, చంద్రశేఖర్, కిశో ర్‌కు మార్‌రెడ్డి, చిట్యాల రాము, శంకర్, వెంకటయ్య, తోట శ్రీను, జోహెబ్, ఉంగ్లం తిరుమల్, మైనార్టీ నాయకులు, మత పెద్దలు, ముస్లిం ఉన్నారు.



పెద్ద ధన్వాడ

# అష్టదిగ్బంధం!

**పెద్ద ధన్వాడ చుట్టూ మఫ్టీలో పోలీసులు**

- **గ్రామ సరిహద్దుల్లో పకడ్బందీగా నిఘా**
- **బలగాలన్నీ ఇంకా రాజోళి పీఎస్‌లోనే..**
- **భయం నీడలో ఇథనాల్ బాధిత గ్రామాలు**
- **ఏ నిమిషానికి ఏం జరుగుతుందోనన్న టెన్షన్**
- **గ్రామం నుంచి వెళ్లాలన్నా.. రావాలన్నా వణుకు..**
- **ప్రాణాలైనా ఇస్తాం కానీ.. ఫ్యాక్టరీ మాత్రం పెట్టనివ్వమంటున్న రైతులు**

పెద్ద ధన్వాడ అష్టదిగ్బంధంలోకి వెళ్లింది. నాలుగు రోజుల కిందట గ్రామ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును నిరసిస్తూ రైతులు, ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి విదితమే.. ఈ నేపథ్యంలో పోలీసులు పలు గ్రామాలపై నిఘా ఉంచారు. ఎవరొ స్తున్నారు.. ఎవరు వెళ్తున్నారు.. గ్రామ శివారులో మఫ్టీలో ఉన్నారు. దీంతో ఏ నిమిషానికి ఏం జరుగుతుందోనన్న టెన్షన్ సర్వత్రా నెలకొన్నది. గ్రామం నుంచి వెళ్లాలన్నా.. రావాలన్నా జంకుతున్నారు. మీరెన్ని నిర్బంధాలు పెట్టినా ఫ్యాక్టరీ ఏర్పాటును మాత్రం అనుమతించమని 12 గ్రామాల వాసులు తెగేసి చెబుతున్నారు.

అలంపూర్/రాజోళి, జూన్ 7 : ఇథనాల్ కంపెనీ బాధిత గ్రామాల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఏ రోజు ఏమవుతుందో, ఏ నిమిషానికి ఏం జరుగుతుం దోనని ఒళ్లంతా కండ్లు పెట్టుకుని ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కంపెనీ నిర్మాణ స్థలం వద్ద గత నాలుగు రోజుల కిందట జరిగిన ఘటనకు సుమారు 41మందిపై పోలీసులు కేసులు నమోదు చేయగా వారిలో 12మందిని రిమాండ్ చేసి విషయం విదితమే. అయితే మిగతా వారి కోసం పోలీసులు గస్తీ ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ సమా చారం. ఇంటి పెద్ద దిక్కును పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడంతో ఇంటి వద్ద ఉన్న వారి కుటుంబ సభ్యులు భయాందో ళనతో ఉన్నారు. జరిగిపో యిన ఘటనకు సంబంధించి గ్రామం లోకిఏ కొత్త వ్యక్తి వచ్చినా గ్రామస్తులు అనుమానంతో ఓ కంట కనిపెట్టి చూస్తున్నారు. వచ్చిన వారు సమా చార సేకరణ కోసం ఇథనాల్ కంపెనీకి చెందిన వారా..? పట్టుకు పోవ డానికి వచ్చిన పోలీసులా..? న్యూస్ కవరేజ్ కోసం వచ్చిన మీడియా వారా...? ఇంకేవరైనా ఉంటారేమో నని అనుమానంతో చూస్తున్నారు. వారి బాధలు చెప్పుకోవ డానికి మాట్లా డాలంటే కూడా జంకుతున్నారు. గ్రామంలో ఏ వ్యక్తిని పలుకరించిన ఆవేదనతో కూడిన మాటలే వినబడుతున్నాయి. గ్రామం చుట్టూ ఉన్న రోడ్లపై గ్రామానికి వెళ్లే దార్లలో, బయటకు వచ్చేదారు ల్లోనూ అన్నింటా పోలీసులు మఫ్టీలో కాపలా కాస్తుండడంతో గ్రామస్తులు ఏ శుభ, అశుభ, కార్యాలకు వెళ్లలన్నా, పొలాలకు వెళ్లాలన్నా జంకుతున్నారు. పోలీసు వారి జాబితాలో పేర్లు నమోదై ఉన్న వ్యక్తులు కనిపిస్తే చెప్పపెట్టకుండా తీసు కెళ్లి పోతున్నారని గ్రామస్తులు ఆరో పిస్తున్నారు. రాత్రిళ్లు అయితే గ్రామంలోకి వచ్చి ఇండ్లల్లో పడుకున్న వారిని కూడా ఎత్తు కెళ్తారేమోనని భయంతో కండ్లలో ఒత్తు లేసుకుని జాగారం చేస్తున్న పరిస్థితి నెలకొంది. మొత్తం మీద ఏ నిమిషానికి ఏం జరు గుతుం దోననే ఆందోళనైతే గ్రామస్తుల కండ్లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆడ మగ, పిల్లా, జల్లా ఎవ రిని కదిలిం చినా దీన గాథలే విని పిస్తున్నాయి. ఎవరు వచ్చి మమ్మల్ని ఆదుకుంటారా అని ఎదురుచూస్తున్నారు. 12 గ్రామాలకు సంబంధిం చిన సమస్యను పరిష్కారం చేయకుండా వారి స్వలా భాల కోసం నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరో పించారు. ఈ సమస్య ఏ పార్టీకి సంబంధించి కాదని అన్నం పండించే అన్న దాతలది అని బాధితులు స్పష్టం చేశారు.


**ఇంత విషం పోసి చంపండి..**

మా పాప పదో తరగతి సర్టిఫికెట్ కోసం వెళితే దొరికిచ్చుకొని పోలీస్ స్టేషన్ తీసు కెళ్లారు. ఏం తప్పు చేశారని పోలీసులు పట్టుకుపో యారని గృహి ణులు ప్రశ్నిస్తున్నారు. కాలుష్యం వెదజల్లే కంపెనీ వద్దని గుండెలు బాదుకుంటున్నా వారికి పట్టండం లేదా.. మమ్మల్ని ఇంత ఇబ్బంది పెట్టే బదులు ఇంత విషం ఇచ్చి సంపి మా శవాల మీద కంపెనీ కట్టుకొని బతకండంటూ మహిళలు ముక్త కంఠంతో వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.



తగిలిన దెబ్బలు చూపుతున్న రైతు

ఏ పని మీదనైనా బయటకు వెళ్లాలంటే కూడా భయంగా ఉందం టున్నారు. ఇండ్ల వద్ద ఇంటి ముందు రాత్రిళ్లు నిద్ర పోవాలంటే కూడా ఏం జరు గుతుం దోననే ఆందో ళనలో గ్రామస్తులంతా ఉన్నారు. ఏది ఏమైనా ప్రాణా లైనా ఇస్తాం.. కంపెనీ మాత్రం కట్టనివ్వం.. అంటూ అన్న దాతలు భీష్మించుకొని ఒకే మాట మీద ఉండటం గమనార్హం.



పెద్ద ధన్వాడ సమీపంలోని నిర్మానుష్యంగా ఉన్న ఫ్యాక్టరీ నిర్మించే ప్రాంతం



పెద్ద ధన్వాడలో విషయం చిమ్మె ఫ్యాక్టరీ మాకొద్దు అని అమరుల స్తూపానికి వాల్ రైటింగ్ చేసిన గ్రామస్తులు



పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

**పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారు**



బ్యాంక్ పనిమీద మాన్‌దొడ్డి గ్రామానికి వెళ్లి వస్తుంటే దారిలో పోలీసులు కాపుకాసి వచ్చిన రైతులను వచ్చినట్లు పట్టుకొని కొడుతూ ఇబ్బందులు పెడుతున్నారు. కర్రలతో కొడుతు దొరికిన వారిని దొరికినట్లు పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇథనాల్ ఫ్యాక్టరీ ఎట్టి పరిస్థితులలో మాగ్రామాల్లో వద్దు.

**- మోహన్, రైతు, పెద్ద ధన్వాడ, జోగుళాంబ గద్వాల జిల్లా**

**మాబావను అన్యాయంగా అరెస్టు చేశారు..**



అభం శుభం ఎరుగని మాబావను అన్యాయంగా అరెస్టు చేస్తి పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారు. మాబావ పొలం పనులు తప్పా బయటి ప్రపంచం తెలియని వ్యక్తి ఇథనాల్ కంపెనీ అనే భూతంతో ఈ రోజు జైలు పాలయ్యాడు. పొలం పనులు తప్పా వేరే పని చేయలేని వ్యక్తులు భూముల కోసం పోరాడితే కేసులు పెట్టారు. ఇప్పుడు ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆరు పశువులకు మేత నీళ్లు పెట్టే దిక్కులేదు. మా అక్క ఏడుస్తూ ఏం పనులు చేసుకోలేక పోతున్నది.

**- సోమేశ్వరమ్మ, పెద్ద ధన్వాడ, జోగుళాంబ గద్వాల జిల్లా**

**బస్సు దూకి వచ్చా..**



పోలీసులు నన్ను బలవంతంగా బస్సు ఎక్కించారు. నా పక్కల ఉన్నవారిని కొడుతుంటే భయం వేసింది. చిన్న ధన్వాడ రోడ్డు లో స్పీడ్ బ్రేకర్ దగ్గర బస్సు స్లో కావడంతో అద్దాల నుంచి కిందకు దూకి పారిపోయి వచ్చాను.

**- తిరుమల్ (9 ఏండ్లు)**

**బస్సు దింపి కొట్టారు**

మంగళవారం సాయంత్రం పెద్ద ధన్వాడకు వస్తుంటే బలవంతంగా బస్సు ఎక్కిస్తూ కొట్టారు. మధ్యలోకి వెళ్లిన తర్వాత బస్సు దింపి మళ్లీ కొట్టారు. పోలీసులను చూస్తే భయంగా ఉంది. బయటకు రావాలంటే ఎక్కడ మళ్లీ పోలీసులు వస్తారో అని భయమేస్తోంది. నిద్రకూడా సక్రమంగా పట్టడం లేదు. వణుకుతున్నాం..

**- వినోద్, పెద్ద ధన్వాడ, జోగుళాంబ గద్వాల జిల్లా**



# మృగశిర ఆగమనం

భారతీయ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఒక్కో నక్షత్రానికి .. ఒక్కో కార్తెకు.. రాశికి ప్రత్యేకత ఉంటుంది.. అందులో మృగశిరకు మరింత విశిష్టత ఉన్నది.. రోహిణి కార్తెతో రోళ్లు పగిలే ఎండలతో సతమతమైన జీవకోటికి మృగశిరం చల్లని కబురు చెబుతుంది.. ఈ కార్తెలోనే రుతుపవనాల ఆగమనం జరుగుతుంది.. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అంటూ సాగు పనులు చేపడతారు.. అంతే గాక ఈ కార్తెలో చేపలు విరివిగా తినడం వల్ల అనేక రోగాలు నయం అవుతాయి.. అదే నమ్మకంతో కార్తెనాడు చేపమందును తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది.. అంతేగాక మృగశిర కార్తెకు పురాణాల్లో కూడా ఎంతో విశిష్టత ఉన్నది.. ఈ కార్తె గురించి భగవద్గీతలో.. పురాణాల్లో ప్రత్యేక స్థానం ఉండడం విశేషం.

– గద్వాల టౌన్, జూన్ 7

- **చేపలకు యమ డిమాండ్**
- **రైతులకు అదును**
- **నేడు మృగశిర కార్తె**



మృగశిర కార్తెను ప్రతి ఏడాది జూన్ మాసంలో జరు పుకొం టారు. సూర్యుడి మృగశిరం లోకి ప్రవేశంచడంతో మృగశిర కార్తెగా పిలు స్తారు. అంతేకాక మృగశిర నక్షత్రానికి చంద్రుడు 14 రోజులు సమీపంలో ఉంటాడు.. అందుకే మృగశిర అనే పేరు వచ్చింది. ఈ కార్తెలో నైరుతి రుతుపవనాలు దేశం లోకి ప్రవేశించడం జరు గుతుంది. రోహిణి కార్తెలో రోళ్లు పగిలేలా ఉన్న ఎండలతో సతమ తమైన జీవ కోటికి చల్లని వాతావరణం ఈ కార్తె అందిస్తుంది. తొలకరి జల్లులు కురిసి పుడమి చల్లబడి సాగుకు అనుకూలంగా మారు తుంది. దీంతో రైతన్నలు ఏరువాక సాగు పండుగను ప్రారం భిస్తారు. ముందుగా వానలు రావ డంతో కాలం కలిసొచ్చిన ట్లేనంటూ సంతో షంగా సాగును చేప డతారు.

**కార్తెను ఎలా జరుపుకొంటారు..**

మృగశిర కార్తెను మొదటి రోజున దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలు స్తారు. ఈ రోజు బెల్లంలో ఇంగువను కలు పుకొని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రతను ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుం టుం దని పెద్దల నమ్మకం.

**చేపలకు యమ డిమాండ్..**

మృగశిర కార్తెలో చేపలు తినడం మన పెద్దల నుంచి వస్తున్న ఆనవాయితీ. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో వేడి చల్లబడుతుంది. వేడిని పుట్టించేందుకు చేపలను తింటారు. అంతేకాక చేపలు తినడం కార ణంగా ఉబ్బసం, అస్తమా రోగులకు ఎంతో ఉపశమనం కలు గుతుంది. అలాగే కొత్త నీరు వచ్చి చేరు తుంది. దీంతో రోగాలు వచ్చే అవ కాశం ఉండడంతో రోగని రోధక శక్తి తగ్గుతుంది. రోగాల నుంచి కాపాడుకుంటూ, రోగ నిరో ధక శక్తి పెంచుకోవాలంటే చేపలు తినాల్సిందేనని పెద్దలు చెప్తుం టారు. దీంతో చేపలకు యమ డిమాండ్ ఉంటుంది.

**నడిగడ్డలో స్పెషల్..**

మృగశిక కార్తెను నడిగడ్డలో మరింత స్పెషల్‌గా జరుపుకొంటారు. కార్తె రాకను పెద్ద పండుగలా జరపుకొం టారు. మృగశిర కార్తె నాడు నల్ల కోడి తినితిరాల్సేందేంటూ మాంసహార ప్రేమికులు ఎంత ధరైనా చెల్లించేందుకు పోటీ పడతారు. దీంతో నల్లకోళ్లకు డిమాండ్. ఒక్కో కోడి ధర రూ.పదిహేను వందల నుంచి రూ.2 వేలకుపైగా ధరలు పలుకుతున్నాయి. శాఖహారులు మామిడి పండ్ల రసం అట్లు తింటారు.

## మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

మూసాపేట(అడ్డాకుల), జూన్ 7 : అడ్డాకుల మండలం లోని గుడిబండ గ్రామంలో మట్టి తరలింపును గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా సెలవు ఉండడంతో కొంత మంది గ్రామంలోని కొండగుట్ట నుంచి హిటాచీ, టిప్పర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని అధికారులు సమా చారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కానీ అధికారులు ఎవరూ రాక పోవ డంతో గ్రామస్తులు కొండగుట్ట వద్దకు వెళ్లి మట్టి తర లింపును అడ్డుకున్నారు. వాహనాలను నిలిపి అక్కడి నుంచి పంపించారు. మట్టి తరలింపుపై ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని తరలింపును అడ్డుకున్నవారిలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, సత్యనారా యణరెడ్డి, శ్రీనివాసులు, దేవన్న, భరత్, కొండయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.